# జర్మన్ యూనివర్సిటీ-జేఎన్‌టీయూ త్రైపాక్షిక ఒప్పందం

- **వచ్చే విద్యా సంవత్సరంలో నాలుగేళ్ల బీటెక్/బీఎస్ డిగ్రీ కోర్సులు**

హైదరాబాద్ సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): జర్మనీలోని 'యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ మేనేజ్‌మెంట్' (యూఏఎం)తో జేఎన్‌టీయూ, మరో మూడు అఫిలియేటెడ్ కళాశాలలు త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందం మేరకు ఆయా కళాశాలల్లో చేరిన విద్యార్థులకు చదువు పూర్తయ్యాక జేఎన్‌టీయూ నుంచి బీటెక్, జర్మనీ యూఏఎం నుంచి బీఎస్ డిగ్రీలను జారీచేస్తారు. యూఏఈతో ఒప్పందం కుదుర్చుకున్న అఫిలియేటెడ్ కళాశాలల్లో నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, కేజీరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్(హితమ్) ఉన్నాయి. ఆయా కళాశాల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో నాలుగేళ్ల(రెండేళ్లు ఇండియా, రెండేళ్లు జర్మనీలో) బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను ప్రారంభించనున్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్, కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఉపాధ్యక్షుడు రోహిత్ కందకట్ల, హితమ్ కళాశాల చైర్మన్ ప్రశాంత్ అరుట్ల, నల్లమల్లారెడ్డి కళాశాల డైరెక్టర్ దివ్య, జర్మన్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఎండీ రాజ్ వంగపండు, ఇండో యూరో సింక్రనైజేషన్ సీఈఓ బంగారాజు తదితరులు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలను చూపిస్తున్న జేఎన్‌టీయూ, జర్మన్ యూనివర్సిటీ ప్రతినిధులు

# కోర్సుల నిర్వహణపై ప్రాథమిక త్రైపాక్షిక ఒప్పందం



**పత్రాలను ప్రదర్శిస్తున్న వీసీ టీకేకే రెడ్డి, జర్మనీ వర్సిటీ ప్రతినిధులు, కళాశాలల నిర్వాహకులు**

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ, జర్మనీ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్(యూఏఎం), అటానమస్ కళాశాలల మధ్య బీటెక్ కోర్సుల నిర్వహణపై బుధవారం ప్రాథమికంగా త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై(లెటర్ ఆఫ్ ఇంటెంట్) సంతకాలు చేసి మార్చుకున్నారు. ఇంజినీరింగ్ కోర్సుల నిర్వహణపై సమీక్షించారు. ఇందులో భాగంగా 2 ఏళ్లు జర్మనీ, మరో రెండేళ్లు అటానమస్ కళాశాలల్లో తరగతుల నిర్వహించేందుకు నిర్ణయానికి వచ్చారు. జర్మనీ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ అధ్యక్షుడు డాక్టర్ క్రిస్టియన్ వెర్నర్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలెగ్జాండర్ టర్నవాల్ బృందం, జేఎన్‌టీయూ వీసీ డా. టి. కిషన్‌కుమార్‌రెడ్డి, అటానమస్ కళాశాలల ప్రతినిధులు, జేఎన్‌టీయూ రెక్టార్ డా. కె. విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, డా. వి. కామాక్షిప్రసాద్, రాజ్ వంగపండు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌ను సందర్శించిన జర్మన్ ప్రతినిధి బృందం



- **త్రైపాక్షిక ఒప్పందంపై చర్చలు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూహెచ్‌ను జర్మనీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ మేనేజ్‌మెంట్ (యూఏఎం) ప్రతినిధి బృందం బుధవారం సందర్శించింది. ఈ బృందంలో యూఏఎం అధ్యక్షుడు ప్రొఫెసర్ డా. క్రిస్టియన్ వెర్నర్, అంతర్జాతీయ డైరెక్టర్- అలెగ్జాండర్ టర్నవాల్డ్ ఉన్నారు. వారు జేఎన్టీయూహెచ్ వైస్ చాన్సలర్ డా. టి. కిషెన్ కుమార్ రెడ్డిని కలిసి చర్చలు జరిపారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం జేఎన్టీయూహెచ్, యూఏఎం, జేఎన్టీయూహెచ్ అనుబంధ ఆటానమస్ కళాశాలల మధ్య త్రైపాక్షిక సహకార అవకాశాలను పరిశీలించడం. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ విభాగాల్లో నాలుగేండ్ల బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను సంయుక్తంగా నిర్వహించే దిశగా చర్చలు జరిగాయి.

ఈ సందర్భంగా యూఏఎం జర్మనీలోని క్యాంపస్‌లు, బోధన మాధ్యమం, కోర్సుల రూపకల్పన వంటి అంశాలపై ప్రతినిధులు వివరించారు. తమ యూనివర్సిటీలో ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన అందుబాటులో ఉందని, అలాగే ప్రముఖ సంస్థలతో ఉన్న ఇండస్ట్రీ అనుబంధాల కారణంగా నాలుగేండ్ల కోర్సులో మూడో సంవత్సరానికే సుమారు 98 శాతం మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని ప్రొఫెసర్ వెర్నర్ తెలిపారు. ఈ సమావేశంలో యూఏఎం, జేఎన్టీయూహెచ్, కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ , నల్లమల్ల రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ మధ్య త్రైపాక్షిక ఉద్దేశ పత్రంను ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా మొదటి రెండు సంవత్సరాలు భారత్‌లో, తరువాతి రెండు సంవత్సరాలు జర్మనీలో విద్యను కొనసాగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖరారు చేసేందుకు తదుపరి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ రెక్టర్ డా. కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డా. వి. కామాక్షి ప్రసాద్, కేజీఆర్‌సీఈటీ వైస్ చైర్మన్ డా. రోహిత్ కందకట్ల, హిటామ్ చైర్మన్ ప్రశాంత్ అరుట్ల, ఎన్ఎంఆర్ఈసీ డైరెక్టర్ డా. దివ్య నల్ల, జర్మన్ సెంటర్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ అధ్యక్షుడు ,మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ వంగపండు, ఇండో యూరో సింక్రొనైజేషన్ సీఈఓ డా. ఎన్. బంగార రాజు తదితరులు పాల్గొన్నారు.



# కోర్సుల నిర్వహణపై ప్రాథమిక త్రైపాక్షిక ఒప్పందం



**పత్రాలను ప్రదర్శిస్తున్న వీసీ టీకేకే రెడ్డి, జర్మనీ వర్సిటీ ప్రతినిధులు, కళాశాలల నిర్వాహకులు**

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ, జర్మనీ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్(యూఏఎం), అటానమస్ కళాశాలల మధ్య బీటెక్ కోర్సుల నిర్వహణపై బుధవారం ప్రాథమికంగా త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై(లెటర్ ఆఫ్ ఇంటెంట్) సంతకాలు చేసి మార్చుకున్నారు. ఇంజినీరింగ్ కోర్సుల నిర్వహణపై సమీక్షించారు. ఇందులో భాగంగా 2 ఏళ్లు జర్మనీ, మరో రెండేళ్లు అటానమస్ కళాశాలల్లో తరగతుల నిర్వహించేందుకు నిర్ణయానికి వచ్చారు. జర్మనీ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ అధ్యక్షుడు డాక్టర్ క్రిస్టియన్ వెర్నర్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలెగ్జాండర్ టర్నవాల్ బృందం, జేఎన్‌టీయూ వీసీ డా. టి. కిషన్‌కుమార్‌రెడ్డి, అటానమస్ కళాశాలల ప్రతినిధులు, జేఎన్‌టీయూ రెక్టార్ డా. కె. విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, డా. వి. కామాక్షిప్రసాద్, రాజ్ వంగపండు తదితరులు పాల్గొన్నారు.